# చర్విత చరణం

"తాతయ్యా, తాతయ్యా, నా కథకి ఓ మంచి పేరు చెప్పు తాతయ్యా" అంటూ అప్పుడే ముగింపుతో సహా కథ రాయడం పూర్తిచేసిన నా మనవడు ఆ కాగితాల్ని నా చేతికి ఇచ్చాడు.

ఇదంతా చదివి "వరకట్నం" అని పేరు పెట్టా" అన్నాను.

"అబ్బా అంత పాత పేరేంటి తాతయ్యా! ఒకవేళ అచ్చయితే ఆ టైటిల్ చూస్తేనే ఆ పేజీ తిరగేస్తారు పాఠకులు. అదీ కాకుంటే అసలు పత్రికలవాళ్ళే ఈ పాతపేరు చూసి కథ వెనక్కి పంపినా ఆశ్చర్యపోనక్కర్లేదు" అన్నాడు వాడు.

"నువ్వెన్ని చెప్పినా ఆ కథకి అదే సరైన పేరు అంతే" అన్నాను స్థిరంగా.

"ఏంటి తాతయ్యా ఇంకా పాత చింతకాయలా ఆ పేర్లు. పోనీ 'కట్నం తీసుకురా' అనో 'కట్నం అడిగారా' అనో అలా ఈ లేటెస్ట్ ట్రెండ్‌కి సరిపోయేటట్లన్నా కాకుండా ఏ కాలం నాటిదో పేరు చెప్తావ్"


"ఒరే పిచ్చి సన్నాసి. అసలు 'కట్నం' అనేదాని మీద దృష్టిపెట్టి దాని ఆధారంగా ఓ కథ అల్లి రాశావా! నిజానికి ఇది ఇవ్వాల్టి సమస్య కాదు ఎప్పటిదో. దీనిమీద ఇప్పటికే చాలా చాలా మంది ప్రముఖులు, సామాన్యులు కూడా బోల్డన్ని కథలు రాశారు."


"అయితే" అన్నాడు నా మాటలు పూర్తి కాకుండానే.

"వస్తున్నా వస్తున్నా నన్ను పూర్తిగా చెప్పనీ మరి."

"ఉదాహరణకు మా తాతయ్య కథనే తీసుకుందాం. ఆ కథని నీ చేత కూడా

పెనుమాక నాగేశ్వరరావు






## సిద్ధార్థ

రచయిత:
ఇచ్ఛాపురపు
రామచంద్రం
పేజీలు : 82
వెల : రూ. 50/-

**ప్రతులకు : డా. మోటూరి శ్రీరామకృష్ణ, అభినంద హోమియో హాస్పిటల్, మోటూరి హోమియో సెంటర్, వారణాసి మెజిస్టిక్, 2వ లైను, కంకటాల ఫాషన్స్ కాంప్లెక్స్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఇచ్ఛాపురపు రామచంద్రం, బి-1, వైష్ణవీ ఎంక్లేవ్, ఉడ్‌పేట, అనకాపల్లి.**

ప్రముఖ రచయిత శ్రీ ఇచ్ఛాపురపు రామచంద్రగారిని తెలియని ఆంధ్ర దేశ పాఠకులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ఆయన కలం నుండి జాలువారిన ఓ ఏడు కథల సంకలనం ఇది. రాసిలోనే కాకుండా వాసిలో కూడా ఎన్నదగిన కథలు వ్రాసారు వారు. మొదటి కథ సిద్ధార్థలో మానవుని అంతరంగ స్ంఘర్షణ చక్కగా చిత్రించారు. నైతిక పాఠాలు బోధించిన తల్లి నోటి నుండి పరమ తాగుబోతు తిరుగుబోతు అయిన తండ్రి గొప్పతనం గూర్చి విన్న 'సిద్ధార్థ'ని కథ ఇది. ప్రతి పాత్ర తన అనుభవాన్ని, మనసులోని మాటను పాఠకుడితో పంచుకుంటుంది. ఆఖరున ఈ జీవితం ప్రశ్నార్థకమవుతుంది.

ఇక రెండవ కథలో హాస్యాన్ని తమ కథాంశంగా ఎంచుకుని వ్యంగ్యంగా సాగించారు రచయిత. ఈ కథ బార్బర్ దుర్గారావు కథ. రాజకీయ నాయకుడు ఒక సామాన్య 'బార్బర్‌షాపు' ప్రారంభోత్సవానికి ఎంత 'హంగామా' సృష్టిస్తాడో తెలుపుతుంది. 'అమ్మా... ఆకలీ' కథలో అడుక్కునే మనిషి ఒక అమ్మగా తను అడుక్కుని వచ్చిన అన్నాన్ని తన అవిటి కొడుక్కి తను తినకుండా పెడుతుంది. ఆకలితో రగిలిపోతున్న కొడుకు తల్లి ఆకలి పట్టించుకోకూడా మొత్తం తనే ఆరగిస్తాడు. అతనికి కడుపు నిండటంతో తృప్తి పడుతుంది.

'జీవితం' కథలో ఒక డాక్టరు యొక్క అనుభవం చెప్తాడు. ఆఖరి కథ 'స్పర్శ' మొత్తం మీద ఎవరూ అనుకోని అంశంపై వ్రాయబడింది. అన్నీ ఉడిగిన ఒక ముసలి వాడు సాని కొంపలకు వెళ్ళి తాను ఎంతో తృప్తి పొందే 'స్పర్శ' కొరకు తపిస్తాడు. 'స్పర్శ' అంశంపై చాలా చక్కని కథ వ్రాశారు శ్రీఇచ్ఛాపురపు. 'కథల సంపుటం' అన్నీ రుచులతో వెలువరించారు. కథా ప్రియులు తమ సాహితీ భాండాగారంలో ఉంచుకోదగిన కథా సంకలనం ఇచ్ఛాపురపు రామ చంద్రం కథలు సిద్ధార్థ.

**- చివుకుల రామేశ్వర్**

చదివించాను. గుర్తుందా? ఆ కథకి ఆయన పెట్టిన పేరు కూడా "వరకట్నం" అనే. అందులో ఆయన చెప్పిన విషయం ఏమిటి? రెండు దిగువ మధ్యతరగతి కుటుంబాలవారు తమ పిల్లలకి పెళ్ళిళ్ళు చేయాలనుకుంటారు. వారు దగ్గరి బంధువులు కూడా. పిల్ల తండ్రి కట్నం ఇచ్చుకోలేడని తెలుసు. అయినా ఆడవారు అచ్చటా ముచ్చటా అంటూ అసలు కట్నమే లేకపోతే వెలితిగా ఉంటుందని చెప్పి బలవంతాన కాస్తో కూస్తో కట్నంగా ఇవ్వాల్సిందేనంటారు. ఆ కుటుంబంలో అయితే పిల్ల సుఖపడుతుందనే నమ్మకంతో పిల్ల తండ్రి తన పెంకుటిల్లు తనఖా పెట్టి డబ్బు తెస్తాడు, పెళ్ళితంతు పూర్తి చేస్తాడు. అమ్మలక్కలు, ఇరుగుపొరుగు అందరూ ఆయన ఉదారతని తెగ మెచ్చుకుంటారు. అమ్మాయి అత్తవారింటికి వెళ్ళిపోతుంది. ఇంటిపై తెచ్చిన అప్పు ఎలా తీర్చాలా అని ఆలోచించి ఆలోచించి ఎటూ దారి కనిపించకపోవటంతో దిగులుపడి అనారోగ్యం పాలవుతాడు పిల్ల తండ్రి. విషయం తెలుసుకున్న వియ్యంకుడు ఆ అప్పు తీర్చి ఇంటి దస్తావేజులు తెచ్చి పిల్ల తండ్రి చేతికి ఇస్తాడు. ఆ సన్నివేశంలో ఆ ఇద్దరి మధ్య వున్న స్నేహం గురించి, డబ్బు విలువ గురించి, వరకట్న దురాచారం గురించి తాతగారు రాసిన వాక్యాలు హృదయాన్ని హత్తుకునేలా వున్నాయ్. ఆనాడు ఆ కథ చాలా మంచి గుర్తింపు పొందింది.

ఆ తర్వాత మా నాన్నగారో కథ రాశారు. దానిపేరూ 'వరకట్నం' అనే పెట్టారాయన. అదీ నువ్వు చదివావు. దాంట్లో ఆయన చెప్పిందేమిటి? పెళ్ళి చూపుల కార్యక్రమం పూర్తయ్యాక కట్నకానుకల గురించి మాట్లాడుకుంటారు ఇరుపక్షాలవారు. ఉభయులకూ సంబంధం బాగా నచ్చుతుంది. ఇద్దరూ ఆర్థికంగా బలమైనవారే. అయితే కట్నం బేరంలో మగపెళ్ళివారు మరీ మొండిగా వ్యవహరిస్తున్నారని తన అభిమానం దెబ్బతింటున్నదనీ అనిపించినందువల్ల పిల్ల తండ్రి ఆ సంబంధం వదులుకుని అంతకన్నా డబ్బున్న వారి అబ్బాయిని పూర్వం వారి కంటే తక్కువ కట్నానికి పిల్లనిచ్చి పెళ్ళి చేస్తాడు. తన పంతం నెరవేరినందుకు మహా సంబరపడిపోతాడు. ఆ రెండు కట్నాల మధ్యన వ్యత్యాసం ఆ రోజుల్లో రెండు వరహాలనుకుంటాను. కథ చివర్లో రెండు వరహాల కోసం మా నాన్న నాకు ఇష్టం లేని పెళ్ళి చేసి నా గొంతు కోశాడని ఏడ్వటం, ఆ ఏడుపు విన్న తండ్రి జీవితాంతం కుమిలికుమిలి ఏడ్వటంలో ఆ కథ ముగుస్తుంది.

సరే నేనురాసిన 'వరకట్నం' అనే కథ నా కథల సంపుటిలో కూడా చోటు చేసుకున్నది. నువ్వు చదివిందే కదా! ఆ కథకి బహుమతి కూడా వచ్చింది. దాన్లో నే చెప్పిందేమిటి పెళ్ళికొడుకు పెళ్ళికూతురి మెడలో తాళి కట్టబోయే సమయానికి అబ్బాయి తండ్రి తమకు కట్నంలో బకాయి వున్న సొమ్ము ఇవ్వమని అడుగుతాడు. సమయానికి సొమ్ము దొరకలేదని ఒక్క పదిరోజుల్లో తప్పక సర్దుబాటు చేస్తాననీ పిల్ల తండ్రి బ్రతిమాలుకుంటాడు. కాదని కొడుకుని పెళ్ళిపీటల మీద నుంచి లాక్కు వెళ్తాడు. తన అశక్తతకు ఏడుస్తూ కూలబడతాడు అమ్మాయి తండ్రి. పీటల మీది పెళ్ళి ఆగిపోయాక ఇక ఆ పిల్లను ఎవరు చేసుకుంటారంటూ భోరున విలపిస్తుంది పిల్ల తల్లి. ఆ ఇద్దర్నీ ఓదార్చటానికి ఎవరితరమూ కాదు. అంతలోనే పెళ్ళి పందిరిలోంచి ఓ యువకుడు వేదిక దగ్గరకు వచ్చి తన వివరాలు చెప్పి వారందరికీ అంగీకారమయితే ఆ పిల్లను తను వివాహం చేసుకుంటానంటాడు. ఆవేశంగా ఆ యువకుడు చెప్పిన ఆదర్శాలు ఆ కథకు మంచి బలం చేకూర్చినై. వరకట్న దురాచారం సమసిపోవాలి అంటే అలాంటి ఆదర్శమైన యువకులు సమాజంలో ఇంకా ఇంకా ఎక్కువ సంఖ్యలో తయారు కావాలనే సందేశం అందించాను.

అదీ అయిపోయి మా తాతలనాటి కథలూ, మా నాన్నగారి కాలం నాటి కథలూ, చివరికి నా తరంవారి కథలూ అయిపోయి మీ నాన్నతరం వచ్చేసరికి అదే "వరకట్నం" అనే పేరునే ఆయన రాసిన కథ కూడా నువ్వు చదివిందేగా!

ఆ కథలో తండ్రీ కొడుకుల మధ్య మనస్పర్థలు వస్తాయి. అందుకు కారణం తండ్రి తనకు ఒక ఉద్యోగాన్ని ఇప్పించగల అవకాశం వుండీ కూడా ఇప్పించడు. కొడుకు నిష్ఠూరాలాడతాడు. అయినా చలించకుండా నిరుద్యోగ సమస్య తాండవిస్తున్న రోజుల్లో వరకట్నంగా ఆ ఉద్యోగం ఆశచూపి ఇక ఏమాత్రం పనిలేకుండా అల్లుడికి ఆ ఉద్యోగం ఇప్పించి కూతురి పెళ్ళి చేస్తాడు ఆ మధ్యతరగతి తండ్రి. మంచి మొగుడు దొరికినందుకు మహా సంతోషపడిన కూతురి ముఖంలోని ఆనందాన్ని చూసి తృప్తిపడిన ఆ తండ్రి. కొడుకు కోపానికి గురి అవుతాడు. కథ చివర్లో ఆ తండ్రీకొడుకుల మధ్య మళ్ళీ సయోధ్య కుదురుతుంది."

"నిజమే మీరందరూ మీ కథల్లో కట్నం ఇప్పించారు కానీ నేను.."

వాడి మాటల్ని మధ్యలోనే ఆపేసి,

"నువ్వు మాత్రం చేసిందేమిటి? ప్రేమించుకున్న ఇద్దరు యువతీ యువకులు తమ ప్రేమాయణాన్ని ఇళ్ళల్లో పెద్దవాళ్ళకు తెలియజేస్తారు. అబ్బాయి తండ్రి, కట్నం ఇచ్చేవాళ్ళయితే ఆ పెళ్ళికి తనకి అభ్యంతరం లేదని చెప్తాడు. అతగాడు బహు పిసినారి. కట్నం ప్రసక్తి వస్తే పెళ్ళే చేసుకోనని పట్టుబట్టి అదే విషయం ప్రియుడితో చెప్తుంది ఆ అమ్మాయి. ఉభయ తారకంగా ఇద్దరూ ఓ ప్రణాళిక వేసుకుంటారు. అబ్బాయి ఉద్యోగస్థుడు కాబట్టి ఓ లోన్ తీసుకుని ఆ దబ్బుని అమ్మాయి తండ్రిచేత కట్నంగా తండ్రికి ఇప్పించి పెళ్ళయ్యి ఇద్దరు పిల్లలు పుట్టేవరకూ ఆ లోన్‌ని ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో తీర్చుకుంటూ వుంటాడు అతగాడు. భార్య ఎలాగయినా తమ కొడుక్కి కట్నం లేకుండా పెళ్ళి చేయాలని నిర్ణయించుకుంటారు. అంటే నువ్వూ కట్నం ఇప్పించావు గదరా" అన్నాను వాడితో.


"కథలు రాసేవాళ్ళు కట్నం తీసుకోవడం దురాచారం అంటూనే వారి కథల్లో కట్నాలు ఇప్పించారు. ఇప్పిస్తున్నారు. నిజ జీవితాల్లో ప్రతి ఒక్కరూ కట్నాలంటే ఏవగింపుగా మాట్లాడుతూనే అప్పోసొప్పో చేసి ఆడపిల్లని అత్తవారింటికి పంపుతూనే వున్నారు. ఇక ప్రభుత్వంవారు వరకట్నం ఇవ్వడం, తీసుకోవడం చట్టరీత్యా నేరం అని "స్మోకింగ్ ఈజ్ ఇన్‌జురియస్ టు హెల్త్" అని సిగరెట్ పెట్టెలమీద ముద్రింపచేసినట్లు ప్రకటనలిచ్చి చేతులు దులుపుకుంటున్నారు."

"లంచం ఇచ్చి పనులు చేయించుకోవడం, కట్నం ఇచ్చి పెళ్ళిళ్ళు చేయడం ఇప్పుడెవరూ దురాచారాలుగా భావించడం లేదు. అవి రెండూ దసరా మామూలంత మామూలు విషయాలైపోయినై. అందుకని ఇకనుంచి అలాంటి కథలు రాయకు. రాసీ ప్రయోజనం వుండదు. ఎటూ రాశావు కాబట్టి దీనికీ అదే పేరు పెట్టు" అన్నాను.

"అవును తాతయ్యా. నేనూ నీతో ఏకీభవిస్తున్నాను. దీని పేరు 'చర్విత చరణం' అన్నాడు సీరియస్‌గా ఆలోచనలో పడిన నా మనవడు. అంతేకాదు, ఆడవాళ్ళంతా 'కట్నాలు అడిగితే పెళ్ళిళ్ళు చేసుకోం' అని తిరగబడాలి" అని కూడా అన్నాడు వాడు. ❋

## చూడ చూడ!

ఎన్నడో పూచే పూలు నా
హృదయమందు
ఊహాలో పుట్టి పర్థిల్లె ఊసులల్లి
ప్రియతమములైన వలపు కోరికలు
సాగి
గంథిలంబయ్యె జ్ఞాపక గగన సీమ
తుంటరి జోక లీల
కనుదోయిని సాగిన
తీరులోన - వా
ల్గంటికి రాగ సంచరిత
కామన లబ్బుట
చూచినాను - పై
రంటిన మంత్ర లజ్జ
తనువంతయు
ప్రాకినొగాకయు, చే
యంటకె జారిపోయినద! అంచుల పై
రణి కట్టుదప్పచున్!
చూచి కురంగ నేత్ర నెరచూపుల,
మోదుగపూవు మోవిపై
పూచి రవంత నవ్వులలి పూతగ,
ముత్తెపు స్వేదబిందువుల్
తోచెను బుగ్గపై కలికి తొరపు ప్రేమ
రహస్య భావనా
చ్ఛాచిత బుద్ధిగాక వగలన్నియు నాకడ
కుప్పవోయునే!
ఆ ముద్దు నెమ్మోము
హాసార్ధమగుచుండ కవనంబు
నాలోనయువతరించె



ఆ నుడి తెనెలనాని యానని
తోనె గానంబు నా నోట
కళలు నేర్పె
ఆ రూపురేఖల అందాల
నరయుగా శిల్పంబు
నాచేత చెన్ను మీరె
ఆ నడవడి తీరు
ఆశయంబు గమనింప
ప్రణయ తత్వములోన భద్రపడిమె
నిన్ను సృష్టి చేసిన యామహోన్నతునకి
అబ్బురమ్ము కలిగి తన్మయత ఘటింప
భువన మోహన మూర్తివే ముద్దులాడి
అబ్బనిదింకేది - నీవెనాకబ్బుచుండ?

\- సాంధ్యశ్రీ

